# RAF SECTOR
## NEWS CLIP
## 04/12/18

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Dainik Bhaskar (Dausa,Raj.)**

विधानसभा चुनाव-2018 • प्रत्येक विधानसभा क्षेत्र में 11-12 कंपनियां तैनात रहेंगी

# भयमुक्त मतदान व सुरक्षा व्यवस्था के लिए अर्द्ध सैनिक बलों की 57 कंपनियां और आईं

कार्यालय संवाददाता | दौसा

विधानसभा चुनाव के लिए जिले में अर्द्ध सैनिक बलों की 57 कंपनियां आ गई। वहीं आरएएफ की दो कंपनियां पहले से ही तैनात हैं। आरएसी की चार कंपनी भी पहले ही आ गई थी। जिले में बीएसएफ, सीआईएसएफ, सीआरपीएफ, आरपीएफ, छत्तीसगढ़ एएसपी आदि की 61 कंपनियां आ चुकी हैं। प्रत्येक विधानसभा क्षेत्र में 11-12 कंपनियां लगाई जाएंगी। जिले में 146 पुलिस मोबाइल पार्टियां लगाई गई हैं। पुलिस मोबाइल पार्टियों को सोमवार को संबंधित क्षेत्र में रवाना किया गया। हर 10 पुलिस मोबाइल पार्टियों पर एक पुलिस सुपरवाइजरी अधिकारी लगाया गया है। जिले में करीब 200 मतदान केंद्रों पर वीडियोग्राफी कराई जाएगी। जिले में क्रिटिकल मतदान केंद्रों पर अर्द्ध सैनिक बलों के जवान तैनात रहेंगे। इनमें 771 पर हाफ सेक्शन व 16 मतदान केंद्रों पर फुल सेक्शन जाब्ता तैनात रहेगा। जिले में रेपिड एक्शन फोर्स की दो कंपनी पहले ही आ गई थी। सोमवार को दौसा में बीएसएफ, आरपीएसएफ व छत्तीसगढ़ की एक-एक कंपनियां आई। वहीं 281 यूपी होमगार्ड भी आ गए।



दौसा| गणेश नगर में फ्लैगमार्च करते आरएएफ के जवान।

## पुलिस व आरएएफ ने किया फ्लैग मार्च


चुनाव में लोगों को मतदान के लिए भयमुक्त वातावरण मुहैया कराने के लिए पुलिस व आरएएफ के जवानों ने सोमवार को शहर में फ्लैग मार्च किया। कोतवाल नरेश कुमार मीणा ने बताया कि पुलिस व आरएएफ के जवानों ने संस्कृत कॉलेज के पास से फ्लैग मार्च शुरू किया। जवानों ने लालसोट रोड, गांधी तिराहा, आगरा रोड, गणेश नगर, गायत्री नगर, जड़ाव फाटक के पास होते हुए शहर में आगरा रोड आदि जगह फ्लैग मार्च किया।

## ईवीएम एवं डाक मत पत्र मतगणना कार्मिकों का प्रशिक्षण आज

जिला निर्वाचन अधिकारी नरेश कुमार शर्मा ने बताया कि विधानसभा चुनाव के ईवीएम एवं डाक मत पत्र मतगणना कार्मिकों का प्रशिक्षण 4 दिसंबर को सुबह 10 बजे से पंडित नवल किशोर शर्मा राजकीय स्नातकोत्तर महाविद्यालय में आयोजित किया जाएगा।जिला निर्वाचन अधिकारी ने बताया कि मतगणना कार्मिकों का प्रशिक्षण महाविद्यालय के कमरा नं. 101, 102, 103, 104, 105, ईवीएम मतगणना के लिए व 113 एवं 114 में डाक मत पत्र मतगणना के लिए कार्मिकों का प्रशिक्षण दिया जाएगा। प्रशिक्षण में समुचित व्यवस्थाएं करने के लिए प्रभारी अधिकारी आयुक्त नगर परिषद दौसा को, प्रभारी अधिकारी सामान्य व्यवस्था प्रकोष्ठ को, मुख्य चिकित्सा एवं स्वास्थ्य अधिकारी को तथा अधीक्षण अभियंता जेवीवीएनएल, प्रभारी अधिकारी वीडियोग्राफर प्रकोष्ठ तथा प्रभारी अधिकारी अनुमति प्रकोष्ठ की रहेगी।

**Sakshi (Nizamabad,TS)**

# నగరంలో పోలీసుల కవాతు



నిజామాబాద్ అర్బన్: నగరంలో సోమవారం పోలీసులు కవాతు నిర్వహించారు. ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సు పోలీసులు ఏసీపీ శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో రెండో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కవాతు నిర్వహించారు. అహ్మద్‌పురకాలనీ, మాలపల్లి, ఖిల్లారోడ్డు, బర్కత్‌పుర, గాజులపేట, శివాజీనగర్, కోటగల్లి, కసాబ్‌గల్లి, పెద్దబజారు, ఆజాంరోడ్, బురుడిగల్లిలో కవాతు జరిగింది. ఎన్నికల నేపథ్యంలో పోలీసులు నగరంలో కవాతు నిర్వహించారు.



Andhra Jyothi (Nizamabad,TS)

# నిజామాబాద్‌కు ర్యాపిడ్‌యాక్షన్ ఫోర్స్



స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్

**ఖిల్లా, డిసెంబరు 3:** శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనరేట్ పరిధిలో బందోబస్తులో భాగంగా సోమవారం జిల్లాకు ర్యాపిడ్‌యాక్షన్ ఫోర్స్ చేరుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న జంషేడ్‌పూర్, ఝార్ఖండ్ బెటాలియన్ కంపెనీలు ఎన్నికల నిర్వాహణకు వచ్చారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈ ఫోర్స్‌ను రప్పించినట్లు పోలీస్ కమిషనర్ కార్తికేయ తెలిపారు. వీరికి ఎన్నికలు జరిగే వరకు 5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజారాం స్టేడియంలో సదుపాయాలు కల్పించామన్నారు. అందులో భాగంగానే డిప్యూటీ కమాండెంట్ పరశురాం కుంద, అసిస్టెంట్ కమాండెంట్ వీరేందర్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది అందరు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.

**Andhra Jyothi (Nizamabad,TS)**

# నగరంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు



నగరంలో కవాతు నిర్వహిస్తున్న రాపిడ్‌యాక్షన్ ఫోర్స్

**ఖిల్లా, డిసెంబరు 3:** రాష్ట్ర అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు నగరంలో సోమవారం రాపిడ్‌యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. నిజామాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌కుమార్ నేతృత్వంలో నగర ఇన్స్‌పెక్టర్ జీ.నరేష్, వివిధ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐలతో కలిసి ఈ కవాతులో పాల్గొన్నారు. ఇందులో భాగంగానే నగరంలో సోమవారం రెండో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజుల్‌పేట్, బర్కత్‌పుర, అహ్మద్‌పురకాలనీ, బురుడుగల్లి, కోటగల్లి, కసాబ్‌గల్లి, బడా బజార్, అజాంరోడ్, అహ్మదీబజార్ ప్రాంతాల్లో ఈ కవాతు నిర్వహించారు.

Namaste Telangana (Nizamabad,TS)

# ఓటు హక్కును వినియోగించుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

నిజామాబాద్ క్రైం: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏసీపీ జి. శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆర్ఏఎఫ్ (ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్) బలగాలతో కలిసి పోలీస్ సిబ్బంది ఫ్లాగ్‌మార్చ్ నిర్వంహించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోనేందుకు పోలీసులు మీకు అండగా ఉన్నారనే భరోసా కల్పించేందుకు ఈ కవాతు చేపట్టినట్లు ఏసీపీ తెలిపారు. నగర సీఐ జి.నరేశ్, రెండో టౌన్ ఎస్సై సంతోష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమందిర్‌లో స్వచ్ఛభారత్

నిజామాబాద్ క్రైం: శాసన సభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో బందోబస్తులో భాగంగా నిజామబాద్‌కు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, జంషెడ్ పూర్, జార్ఖాండ్, బెటాలియన్ నం ఎ/106 కంపెనీ వారు ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు వచ్చారు. ఈ సిబ్బందికి ఐదో టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో రాజారాం స్టేడియంలో వసతి ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ కమాండెంట్ పరశురాం, అసిస్టెంట్ కమాండర్ వీరేందర్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి హనుమాన్ మందిరం, మజీద్ ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్యక్రమంలో ర్యాపిడ్ యాక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న సిబ్బంది

## Sakshi (Nizamabad,TS)

# ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సు 'స్వచ్ఛభారత్'



నిజామాబాద్ అర్బన్: ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు వచ్చిన ర్యాపిడ్‌యాక్షన్ ఫోర్సు నాగారంలోని రాజారాం స్టేడియంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. జంషెడ్‌పూర్, జార్ఖాండ్ బెటాలియన్‌కు చెందిన ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది స్వచ్ఛభారత్ నిర్వహించారు. ముళ్లపొద లను తొలగించి చెత్తచెదారంను తొలగించారు. డిప్యూటీ కమాండెంట్ పరశురాం, అసిస్టెంట్ కమాండర్ వీరేందర్‌కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## Velugu (Nizamabad,TS)



ఎన్నికల బందోబస్తుకు వచ్చిన ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది సోమవారం స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని హనుమాన్ మందిర్, మజీద్ తదితర ప్రాంతాల్లో చెత్తను తీసేసి పరిసరాలను శుభ్రం చేశారు.

- నిజామాబాద్, వెలుగు

# Photos of Deployment/ Fam-Ex of RAF











**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**